క్లుప్తంగా

నియమ నిష్టలతో పూజలు చేస్తే ముక్తి



పెద్దఎల్కిచర్ల పూజలో శివస్వాములు

కొందుర్గు: శివస్వాములు నియమ నిష్టలతో పూజలు చేస్తే ముక్తి లభిస్తుందని గురుస్వామి భూపాలచారి సూచించారు. శివమాల అర్ధమండల దీక్ష సందర్భంగా శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్ల శివరామాంజనేయ స్వామి దేవాలయంలో మాలధారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పుష్పలత



నియామకపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షురాలు జయమ్మ

చేవెళ్ల/మొయినాబాద్: మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మొయినాబాద్ మండలానికి చెందిన పుష్ప నియమితులయ్యారు. ఈ మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునితా రాయ్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షురాలు జయమ్మ శనివారం నియామక పత్రం అందజేశారు. మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన పుష్ప గత కొన్నేళ్లుగా కాంగ్రెస్‌లో పనిచేస్తూ పార్టీ విస్తరణకు కృషి చేయడంతో ఆమెను గుర్తించి జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి పాల్గొన్నారు.

వరిలో మొగి పురుగు.. నివారణ ఇలా..

మంచాల: యాసంగిలో సాగు చేసిన వరిని మొగి (పీక) పురుగు ఎక్కువగా ఆశిస్తోందని తగిన సమయంలో నివారణ చేపట్టాలని వరి పరిశోధన స్థానం కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ పద్మావతి సూచించారు. పురుగు ఉధృతిని గమనించి దీపపు ఎరలు, లింగార్షక బట్టలు ఏర్పాటు చేయడం వలన మొగి పురుగును నివారించవచ్చని అన్నారు. శనివారం మంచాల మండల పరిధిలోని బోడకొండ గ్రామంలో వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరలతో పురుగులు బుట్టల్లో పడిపోతాయని తెలిపారు. పిలక దశలో ఎకరాకు మూడు లింగార్షక బట్టలు పెట్టి అందులో వారానికి 20 నుంచి 30 పురుగులు పడినప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పంట నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, వ్యవసాయ అధికారి శిరీష, రైతులు పాల్గొన్నారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్ చెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆలయ ప్రాంగణంలో అట్టహాసంగా బండలాగుడు పోటీలు నిర్వహించారు. తొమ్మిది జతల కాడీలు వచ్చాయి. ఎస్ఐ శ్రీకాంత్ పందెం గుండు (బండలాగుడు) పోటీలను ప్రారంభించారు. కడారి పెద్ద జంగయ్య ఎద్దులు రూ. 15,000 ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నాయి. బైకని రాములు ఎద్దుల జత రూ. 10,000 ద్వితీయ బహుమతి, గోసుల కృష్ణయ్య ఎద్దుల జత రూ. 5,000 తృతీయ బహుమతిని అందుకున్నారు. వంగూరి మహేశ్ సహకారంతో రైతులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వరశర్మ, ఎంపీటీసీ వందన, మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాసురెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణమ్మ పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి

తలకొండపల్లి: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని చంద్రధనలో ఆయన మాట్లాడారు. మోదీతోనే దేశ భద్రత, అభివృద్ధి సాధ్యమని తెలిపారు. గ్రామాలభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక నిధులను మంజూరు చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి మూడోసారి మోదీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కేక్‌కట్ చేస్తున్న కాలె యాదయ్య, బీఆర్‌ఎస్ నాయకులు



కొందుర్గు: కేక్ కట్‌చేసి పంచిపెడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో, పలు మండల కేంద్రాల్లో, ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. రాజకీయ నాయకులు పీహెచ్‌సీలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



మొయినాబాద్: కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నందిగామ: పండ్లు పంపిణీ చేస్తున్న జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్



షాద్‌నగర్ రూరల్: పరీక్ష ప్యాడ్‌లను అందజేస్తున్న అంజయ్యయాదవ్



కేశంపేట: కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ రవీందర్ యాదవ్

దరఖాస్తుల ఆహ్వానం

కేశంపేట: మండల పరిధిలోని వేములనర్వ గ్రామ శివారులోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయానికి ధర్మకర్తల మండలికి దేవాదాయశాఖ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ఈఓ రవిశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన భక్తులు హైదరాబాద్‌లోని ఉప కమిషనర్, దేవాదాయశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

అబ్బుర పరిచిన విద్యార్థుల నైపుణ్యం

కొందుర్గు: కొందుర్గు గీతాంజలి హైస్కూల్‌లో శనివారం సైన్స్‌ఫేర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల నైపుణ్యాలతో అందరిని అబ్బురపరిచారు. శరీర అవయవాల అమరిక, ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వహణ, నీటి శుద్ధి విధానం, కాలుష్య నియంత్రణ, తదితర అంశాలను సైన్స్‌ఫేర్‌లో ఉంచారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, కావలి యాదయ్య, నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభినందనల వెల్లువ



ఏసీపీ కిషన్‌ను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

చేవెళ్ల: చేవెళ్లకు ఇటీవల బదిలీపై వచ్చిన బంటు కిషన్‌ను మండలంలోని పాలు పార్టీల నాయకులు కలిసి అభినందించారు. శనివారం చేవెళ్ల ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ కిషన్‌ను సీపీఐ నాయకులు కె రామస్వామి, మంజుల, సత్తిరెడ్డి, కె శ్రీనివాస్, సత్యనారాయణ, ఆలూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు అశోక్, వెంకన్నగూడ గ్రామానికి చెదిన కాంగ్రెస్ నాయకుడు కొండన్నోళ్ల రాంరెడ్డి, శ్రీరాంరెడ్డి ఏసీపీని సన్మానించారు.

ప్రదర్శనలతో సృజనాత్మకత పెంపు



విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న డీఆర్‌డీఓ సైంటిస్టులు

డీఆర్‌డీఓ సైంటిస్టు డాక్టర్ సురేష్‌బాబు

షాద్‌నగర్: విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందిస్తాయని డీఆర్‌డీఓ సైంటిస్ట్ డాక్టర్ సురేశ్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ సురేశ్‌బాబు విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పై ఆసక్తిని పెంచి వారి ఆలోచనలను సానబెట్టి నూతన ఆవిష్కరణలు చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమన్నారు. సైన్స్ ఫేర్‌తో విద్యార్థుల్లో సాఫ్ట్‌స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల ఆలోచనలను, ఆసక్తిని ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా గమనిస్తూ ఉండాలని సూచించారు. వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమలో డీఆర్‌డీఓ సైంటిస్ట్ శ్రీకర్, శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల డీన్ ప్రమీల, క్రాంతికుమార్, ప్రిన్సిపాల్ సతీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలి

వెల్‌స్పల్ ఫౌండేషన్ జీఎం సురేఖ

షాబాద్: విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని వెల్‌స్పల్ ఫౌండేషన్ జీఎం సురేఖ అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ మాడల్ పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని, అనుకున్న లక్ష్యాలకోసం క్రమ శిక్షణతో చదువుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాచ్య, ఫౌండేషన్ మేనేజర్ భద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జీఎం సురేఖ

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కొందుర్గు: సీఎం రేవంత్ రెడ్డితోపాటు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బీసీ సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కావలి రాజు, ఆంజనేయులు, బాల్‌రాజ్, నర్సింలు, వెంకట నర్సింహ రెడ్డి, యాదయ్య, గోబ్ర్యానాయక్ పాల్గొన్నారు.



కొందుర్గు: సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్ల ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా జోయా ఫాతీమా, ఆర్‌జేడీగా శివ కుమార్, డీఈఓగా తూభా ఫాతీమా, ఎంఈఓ విజయలక్ష్మి వ్యవహరించారు. అనంతరం ప్రతిభచూపిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

గురుకులాల్లో ఉత్తమ ర్యాంకుల కోసం కృషి



ఫేర్‌వెల్ సమావేశంలో ప్రిన్సిపాల్ రమాదేవితో సిబ్బంది



ఉపాధ్యాయురాలు అనిత, సాత్వికను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రమాదేవి

మొయినాబాద్ రూరల్: గురుకులాల్లోని విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు కృషి చేయాలని హైదరాబాద్ గాంధీ కింగ్ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రసాద్ పుడిగొల్ల, ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. మండల పరిధిలోని టోల్‌కట్ట సమీపంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ చేవెళ్ల బాలికల పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు తొమ్మిదోతరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ప్రిన్సిపాల్ రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు హాజరైన ప్రసాద్ పుడిగొల్ల, భాస్కర మెడికల్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ క్రాంతి మాట్లాడారు. పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తుందని, దీన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి పాఠశాల ప్రిన్సిపాల్ జయమ్మ, బంటారం పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు

ఇన్‌స్పైర్ మనక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని సాత్వికను తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి అభినందించారు. శనివారం మండల పరిధిలో టోల్‌కట్ట సమీపంలోని ఎస్‌వీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన పోటీల్లో పాల్గొన్ని ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. రంగారెడ్డి జిల్లాలోని మొత్తం 84 నమూనాలను జ్యూరీ మెంబర్స్ ప్రొఫెసర్ సురేష్, ప్రొఫెసర్ రఘునందన్, సీనియర్ ప్రాజెక్టు అసోసియేట్ సుబ్రతకుమార్‌లు పరిశీలించి ఎనిమిది నమూనాలను ఎంపిక చేశారన్నారు. అందులో చేవెళ్ల పాఠశాల నుంచి విద్యార్థులు చేసిన రవాణా, ఆవిష్కరణకు సంబంధించిన మాన్‌సూన్ హెల్మెట్ అనే నమూనా ఎంపికయ్యిందన్నారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మి, ఆర్‌సీవో శారదావెంకటేశ్, ప్రిన్సిపాల్ రమాదేవిలు విద్యార్థిని సాత్వికను, ఉపాధ్యాయురాలు అనితను అభినందించారు.

పైపులైన్ గుంతలో పడి వ్యక్తి మృతి



మృతుడు రవీందర్

శంకర్‌పల్లి: గ్యాస్ పైపులైన్‌కోసం తీసిన గుంతలో ఓ వ్యక్తి పడి మృతి చెందాడు. ఈ సంఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పత్తేపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పత్తేపూర్‌కు చెందిన మన్నగల రవీందర్(38) శుక్రవారం ఇంటి నుంచి బయటికి వెళ్లిన అతను రాత్రయినా కూడా తిరిగి రాలేదు. శనివారం మధ్యాహ్నం పత్తేపూర్ సమీపంలోని ఫ్లైఓవర్ కింద గ్యాస్ పైపులైన్‌కోసం తీసిన గుంతలో రవీందర్ మృతదేహం కనిపించింది. దీంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తా..

ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

శంకర్‌పల్లి: ఆటో బోల్తాపడిన ప్రమాదంలో ఓ కూలి మృతి చెందగా మరో ఇద్దరికీ గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంత మంది కూలీలు నెలరోజుల కిత్రం మహబుబాబాద్ నుంచి పటాన్‌చెరు గడ్డలోని పాటీ గ్రామంలో ఉంటున్నారు. రోజుమాదిరిగానే శనివారం కూలీ పనుల నిమిత్తం ఆటోలో వెళ్తున్నక్రమంలో సింగాపూర్ గ్రామ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కూలీలు కిందపడిపోయారు. అందులో పులి సారయ్య(60) అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య వనమ్మ, కూతురు స్వరూపలకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గురుస్వామికి ఘన నివాళి



షాద్‌నగర్ రూరల్: ఎలికట్ట ముఖ్యకూడలిలో నివాళులర్పిస్తున్న అయ్యప్పస్వామి భక్తులు

నందిగామ: వేలాది మంది అయ్యప్ప మాలధారులకు గురువు..గురుస్వామి సతీషన్ నాయర్ అనారోగ్యంతో శనివారం తుది శ్వాస విడిచారు. ఆయన కొన్నేళ్లుగా నందిగామ మండలం పారిశ్రామికవాడలోని అయ్యప్ప ఆలయంలో గురుస్వామిగా ఉండేవారు. వేలాది మందికి మాలధారణ చేసి పేరొందారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే మండలంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. నందిగామతో పాటు పలు గ్రామాలలో సతీషన్ నాయర్ చిత్ర పటానికి పూల మాలలేసి నివాళి అర్పించారు. శంషాబాద్ మండలం పాలమాకులలో నివాసం ఉంటూ నందిగామ మండలంలోని అయ్యప్ప దేవాలయంలో గురుస్వామిగా ఉంటున్నాడు.

షాద్‌నగర్ రూరల్‌లో..

షాద్‌నగర్ రూరల్: అయ్యస్వామి మాలధారణతో భక్తులను క్రమశిక్షణ మార్గంలో నడిపించిన గురుస్వామి సతీషన్‌నాయర్‌కు అభిమానులు, అయ్యప్ప స్వామి భక్తులు నివాళులర్పించారు. ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.



సతీషన్ నాయర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అయ్యప్ప భక్తులు

పదిలో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

కడ్తాల్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో కేజీబీవీ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పదోతరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా.. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడ వెనకబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేజీబీవీ విద్యార్థుల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా.. నూతన భవనాన్ని ప్రారంభించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
జి. మల్లికార్జున్
9505507564